

2 లో..

అకాల వర్షం..అన్నదాత ఆగం

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 4 మే 2026 పేజీలు : 14

# మనిషికి ఆరోగ్యమే గొప్ప సంపద

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ మే 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):

మనిషికి ఆరోగ్యమే గొప్ప సంపద అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శారీరక, మానసిక దృడత్వం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం, ఆరోగ్యం పట్ల ప్రజలలో అవగాహన కల్పించే నిమిత్తం సొసైటీ ఫర్ తెలంగాణ రన్ ఆధ్వర్యంలో అవంతిక కన్స్ట్రక్షన్స్, ఆరోగ్య హాస్పిటల్స్ సహకారంతో ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానం నుండి ఏర్పాటుచేసిన 2 కె, 5 కే,...మిగతా 2లో





## ప్రతి సోమవారం రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం

వార్త 2లో



4

## ప్రధాని మోడీ జనా గ్రహ సభను విజయవంతం చేయాలి..

మే 10న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ 'జనా గ్రహ' సభ ను విజయవంతం చెయ్యాలని నల్గొండ మండల బిజెపి అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్ అన్నారు.

# ఘనంగా శ్రీ శుభం కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవం..



7 లో..



## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిచిన ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

వార్త 6లో

# మనిషికి ఆరోగ్యమే గొప్ప సంపద

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్






(మొదటి పేజీ తరువాయి)

10 కే రన్ లను జిల్లా ఎస్ పి .శరత్ చంద్ర పవర్ లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ప్రజల ఆరోగ్య విషయమై ఇలాంటి రన్ లు నిర్వహించడం సంతోషమని అన్నారు. త్వరలోనే యోగా దినోత్సవం రానందని, ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో అలవాటుగా మార్చుకోవాలని, అప్పుడే మన పనులు మనం ఎలాంటి ఒత్తిడి లేకుండా నిర్వర్తించుకోగలుగుతామన్నారు. సమాజంలోని ప్రజలందరూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా ఉండటమే ముఖ్య ఉద్దేశమని, అలాంటి భావనను ప్రజల్లో తీసుకొచ్చేందుకు ఇలాంటి రన్ లు ఉపయోగపడతాయని అన్నారు. వీటివల్ల మనం ఏ పని చేసినా విజయం సాధించేందుకు అవకాశం ఉంటుందని, ఆరోగ్యానికి మించిన గొప్ప సంపద మరొకటి లేదని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఆరోగ్యం విషయమై 5కే, 10 కే, 2 కె రన్ లు నిర్వహించడం సంతోషమని, ఇటువంటి కార్యక్రమాలు జిల్లాలో మరిన్ని నిర్వహించాలని కోరారు. ప్రతి మనిషి జీవితంలో శారీరక, మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండాలని, రోజువారీ కార్యక్రమంలో దీనిని అలవాటు చేసుకోవాలని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఇలాంటి కార్యక్రమాల ద్వారా నల్గొండ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని



అన్నారు. సొసైటీ ఫర్ తెలంగాణ మగ్గారి శ్రీనివాసరావు, వాకర్స్ అసోసియేషన్ బండారు ప్రకాష్, డాక్టర్ పుల్లారావు, డాక్టర్ రమేష్, అనితా రాణి, డిఎస్పి శివరామిరెడ్డి, ఇతర అధికారులు, తదితరులు, ప్రజలు పెద్ద ఎత్తున 10 కే, 5 కే, 2 కే రన్ లో పాల్గొన్నారు. సుమారు వెయ్యి మంది వరకు ఈ రన్ లో పాల్గొన్నారు.

# అకాల వర్షం..అన్నదాత ఆగం







### ఐకెపి కేంద్రాల్లో తడిసిన ధాన్యం

### తుంగతుర్తి లో ఈదురు గాలులు

### వడగండ్ల తో కూడిన భారీ వర్షం

### పలు గ్రామాల్లో విరిగిన చెట్లు

### గాలి దుమారానికి రాళ్ల వర్షానికి రాలిన మామిడికాయలు

### నష్టపోయిన మామిడి రైతులు

**తుంగతుర్తి, మే 3,(ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి మండల వ్యాప్తంగా ఆదివారం ఈదురు గాలులతో పాటు కురిసిన అకాల వర్షం అన్నదాతను నిండా ముంచింది. మండలంలో ఈదురుగాలులు, వడగండ్ల తో కూడిన వర్షానికి రైతన్న ఆరుగాలం చేసిన కష్టం ఒక్క వానతో పలు గ్రామాల్లోని ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో విక్రయానికి ఉంచిన ధాన్యం తడిసింది. ధాన్యాన్ని వర్షం బారి నుండి కాపాడుకోవడానికి రైతులు నానా అగచాట్లు పడ్డారు, పలు గ్రామాల్లో రైతులు ఐకెపి కేంద్రాల్లో ఆరబోసుకున్న ధాన్యం వర్షపు నీటిలో కొట్టుక పోయింది. నిర్వాహకులు వడ్లు వర్షానికి తడవకుండా తార్పాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు వర్షం బారి నుండి తమ ధాన్యాన్ని కాపాడుకోవడానికి చాలా ఇబ్బందులు పడ్డారు.కొనుగోలు కేంద్రాల్లో సర్కారు, నిర్వాహకుల నిర్లక్ష్యంతో కాంటాలు సమయానికి కాకపోవడంతో దాన్యం తడిసింది.రైతులు ఎంతో కష్టపడి పండించిన పంట ఈ విధంగా నష్టపోవడం తో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం,అధికారులు సరైన కవర్లు, గోదాములు ఏర్పాటు చేయకపోవడమే ఈ పరిస్థితికి కారణమని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు . అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. భారీ ఈదురుగాలులకు మండల పరిధిలోని వెంపటి గ్రామంలో రోడ్డుకు అడ్డంగా చెట్లు విరిగిపడడం తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇదిలా ఉండగా ఎండల తీవ్రతకు కురిసిన వర్షానికి ప్రజలకు ఉపశమనం కలిగింది, వేడి తగ్గి వాతావరణం చల్ల బడటంతో ప్రజలు కొంత ఊరట పొందారు.

# ప్రతి సోమవారం రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం

### ఈనెల 4 నుండి ప్రారంభం

### డివిజన్ స్థాయి అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలి

### జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్యక్రమానికి ఇది కొనసాగింపు

### డివిజన్ పరిధిలోని ప్రజలు వారి సమస్యలను ఆర్ డి ఓ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించవచ్చు

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ మే 03(ప్రజాజ్యోతి ప్రతినిధి): ఇక పై ప్రతి సోమవారం ఆర్ డి ఓ కార్యాలయాలలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్ స్థాయి ప్రజావానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన ఆర్ డి ఓ లను ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లా కేంద్రంలో మాత్రమే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇక పై ప్రతి సోమ వారం ఆర్డిఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని స్పష్టం చేశారు. డివిజన్ సాయి ప్రజావాణి కార్యక్రమానికి రెవెన్యూ డివిజనల్ అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. డివిజన్ పరిధిలోని డివిజనల్ అధికారులు అందరూ డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలని ఆదేశించారు. డివిజనల్ పంచాయతీ అధికారి, డిప్యూటీ డిఎంహెచ్ఓ, వ్యవసాయ సహాయ సంచాలకులు, డిస్కాం డీఈలు, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యు ఎస్, హౌసింగ్ డి ఈ ఈ లు, సీడీపీవో లు, సహాయ ఎస్ సి, ఎస్ టి, బి సి అభివృద్ధి అధికారులు, డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని ఆదేశించారు. జిల్లా అధికారులందరూ వారి శాఖకు సంబంధించిన అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజవానికి వచ్చిన పిటిషన్లు అన్నింటిని ఆన్లైన్ చేయాలని, ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని చెప్పారు.. ఫిర్యాదులన్నింటినీ సాధ్యమైన త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

# త్రిపురారంలో ప్రధానమంత్రి జనాగ్రహ సభ కార్యవర్గ సమావేశం లో బిజెపి మండల అధ్యక్షుడు రెమడాల రమేష్ :



**త్రిపురారం, మే 3 ( ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలో ప్రధానమంత్రి గారి మే 10 తారీఖున జరగబోయే జనాగ్రహ సభ కి సంబంధించి త్రిపురారం మండల కార్యవర్గ సమావేశం త్రిపురారం మండల బీజేపీ అధ్యక్షులు రెమడాలా రమేష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు,మండల ప్రభారీ గోలి ప్రభాకర్ గారు పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారు అందిస్తున్న సంక్షేమ పథకాలు వారు చేస్తున్న దేశాభివృద్ధి గురించి మాట్లాడారు.. అలాగే 5 రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలలో కచ్చితంగా బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని మాట్లాడటం జరిగింది..అలాగే 10వ తారీఖున జరిగే సభకు ప్రతి బూత్ నుండి 50 మందికి పైగా కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొనే విధంగా కృషి చెయ్యాలని మండల కార్యవర్గ సమావేశంలో అందరికి సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మెరుగు మహేష్ మండల ఉపాధ్యక్షులు మేకల రామకృష్ణయాదవ్ మేకల మధు మూడవత్ హనుము ఎదుర్ల భాస్కర్ సీనియర్ నాయకులు ఉర్దశీడు రామక్రిష్ణ దానవత్ ధనుంజయ కర్ర జానకిరామ్ రెడ్డి కోటూరి వెంకటేశ్వర్లు మండల కోశాధికారి దూళిపాళ్ళ సంపత్ బోస్క నాగరాజు అప్పల అబిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# వేస్ట్ మెటీరియల్ తో క్రియేటివిటీస్ చేయడం అభినందనీయం

## అంగన్వాడీ టీచర్స్ ఏర్పాటు చేసిన స్టాల్స్ పలువురిని ఆకట్టుకున్నాయి

**కోదాడ టౌన్, మే 03 (ప్రజా జ్యోతి):**

కోదాడ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కోదాడ నియోజకవర్గ స్థాయి సమావేశం కోదాడలో ఆర్‌ఎస్వి ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తమ్మర బండపాలెం మొదటి అంగన్వాడి సెంటర్ టీచర్ వెంకటరమణ వేస్ట్ మెటీరియల్ తో తయారు చేసిన బొమ్మలను కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పర్యవేక్షించి టీచర్ ను ఎలా తయారు చేశారు అని వివరాలు అడిగి తెలుసుకుని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకి చిన్ననాటి నుండే వేస్ట్ మెటీరియల్ మెటీరియల్ నుంచి ఏవైతే తయారు చేయగలుగుతారు అవి పిల్లలకు నేర్పించాలని తెలిపారు.



# ఇరుకు గల్లీలో అంగడి... ఇబ్బందులు పడుతున్న ప్రజలు !

**మోత్కూరు, మే 3 (ప్రజా జ్యోతి):**

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహించే కూరగాయల సంత (అంగడి) ఇరుకు గల్లీలో నిర్వహిస్తుండడంతో ఈ దారి వెంట వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.





వాహనాల రాక పోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. అంగడి బజార్ రోడ్డును ఇటీవల చాలా విశాలంగా నిర్మించడం జరిగింది. అంగడి జరిపే కూరగాయల వ్యాపారుల సౌకర్యార్థం మున్సిపాలిటీ అధికారులు విద్యుత్ స్తంభాలకు పెద్దపెద్ద లైట్లు ఏర్పాటు చేశారు. నూతనంగా నిర్మించిన రోడ్డుకు ఇరువైపులా మొరం పోయించి సకల సదుపాయాలు ఏర్పాటు చేశారు. రోడ్డు నిర్మాణం సమయంలో సంత పాత బస్టాండ్ లో కొన్ని వారాల పాటు నిర్వహించారు. అయితే వ్యాపారులు ఇక్కడ మాకు వ్యాపారం బాగా జరుగుతుంది, మేము అక్కడ మా షాపులను పెట్టుకోమని చెబుతున్నారు. అలా కుదరదని మున్సిపాలిటీ అధికారులు కూరగాయల వ్యాపారులకు నచ్చజెప్పిన సమయంలో ఈ ఒక్క వారం వదిలేయండి వచ్చే వారం నుండి మీరు చెప్పినట్లు వింటామని కూరగాయల వ్యాపారులు సమాధానం చెప్పడంతో మున్సిపల్ అధికారులు, పోలీసులు వదిలేశారు. వారి మంచితనాన్ని ఆసరా చేసుకున్న కూరగాయల వ్యాపారులు ఈ ఆదివారం ఏకంగా మళ్లీ పాత బస్టాండ్ రోడ్డుకు పక్కనే కూరగాయలు పెట్టి విక్రయాలు జరుపుతున్నారు. పాత బస్టాండు మూలమలుపు వద్ద వాహనదారులు బాధ్యతా రాహిత్యంతో తమ వాహనాలను పార్కింగ్ చేస్తుండడంతో భారీ వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రమాదాలు సైతం పొంచి ఉన్నాయి. అంగడి ప్రతి ఆదివారం మూడు గంటల సమయంలో ప్రారంభం అవుతుంది. వ్యాపారులు కూరగాయలు పెట్టుకుని కూర్చున్న తర్వాత వారిని లేపడం అధికారులకు సాధ్యం కావడం లేదు. ఇప్పటికైనా అధికారులు ముందస్తుగా అంటే రెండు గంటల సమయంలో (వ్యాపారులు కూరగాయలు పెట్టడం కంటే ముందుగా) పోలీసుల సహాయంతో అంగడిని పాత స్థలంలోకి మారిస్తే తప్ప పరిస్థితి మారే అవకాశం లేదు. అంగడి బజార్ వెళ్లే దారిలో ఓ ప్రైవేట్ ఆసుపత్రి, కూడా ఉండటంతో ప్రమాదం జరిగిన సమయంలో బాధితులను ఆసుపత్రికి తీసుకొని రావడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయితే వ్యాపారులు చెప్పినట్లు అధికారులు వినాలా ? అధికారులు చెప్పినట్లు వ్యాపారులు వినాలా ? అనే ప్రశ్న కూడా ప్రజల్లో తలెత్తుతుంది. నిబంధనలు కఠిన తరం చేసి పాత స్థలంలోకి అంగడి బజారును తరలించి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిటీ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. పోలీసులు సైతం తమ విధి నిర్వహణను సక్రమంగా నిర్వహించాలని, అప్పుడే అన్నీ పనులు సక్రమంగా జరగడం సాధ్యమవుతాయని ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# సేవా దృక్పథం ఉన్నవారు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థలో సభ్యులుగా చేరాలి!

**మోత్కూరు, మే 3 (ప్రజా జ్యోతి):**

ఇతరులకు సేవ చేయాలనే సేవా దృక్పథం సంకల్పం ఉన్నవారు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థలు సభ్యులుగా చేరాలని ఆ సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. ఈ నెల రెండు నుంచి 31 వరకు జిల్లాలో రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు కోసం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఆదివారం మోత్కూరులో సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో రెడ్క్రాస్ కమిటీలను ఏర్పాటు చేయడంలో భాగంగా సభ్యత్వ నమోదును విస్తృతం చేయాలన్న రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ,ఐ ఆర్ సి ఎస్ రాష్ట్ర చైర్మన్ దాన కిషోర్ నిర్ణయంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం జిల్లా కేంద్రంలో రాయగిరి రోడ్డుకు పాత వివేరా హోటల్ పక్కన ఉన్న తమ రెడ్ క్రాస్ భవనంలో ఉదయం 10:30 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సభ్యత్వం తీసుకోవచ్చునని చెప్పారు. అలాగే జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేకంగా సభ్యత్వ నమోదు చేసేందుకు త్వరలోనే ఒక విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సభ్యత్వం తీసుకునేందుకు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డుతో , రూ 1,160 తో, దరఖాస్తు ఫామ్ పూర్తి చేసి కార్యాలయంలో ఇవ్వాలని, పరిశీలించిన అనంతరం శాశ్వత సభ్యత్వాన్ని ఇవ్వటం జరుగుతుందన్నారు. ఇప్పటికే సభ్యత్వం పొందిన సభ్యులలో తమ వివరాలు చేర్పులు, మార్పులు చేసుకునేందుకు కూడా అవకాశం ఉందని చెప్పారు. మరిన్ని వివరాల కోసం చరవాణి నం. 8985960689, 9959997750 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్లు పన్నాల శ్రీనివాసరెడ్డి, కే ప్రభాకర్ రెడ్డి, ఎండి ఖలీల్, యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడు బీసు మచ్చగిరి, మోత్కూరు మండలం ఉపాధ్యక్షుడు ముప్ప వెంకట్రెడ్డి , ముప్ప తిరుమలరెడ్డి , బద్దం నాగార్జున రెడ్డి, అవిరేని శోభన్ బాబు, శ్రీనివాసరావు తదితరులున్నారు.



# వెంపటి లో ఈదురు గాలుల దెబ్బకు కూలిన చెట్లు... సర్పంచ్ తక్షణ చర్యలు





**తుంగతుర్తి, మే 3,(ప్రజా జ్యోతి):**

ఆదివారం సాయంత్రం అకాల వర్షం కురవడంతో పాటు భారీ ఈదురు గాలులకు మండల పరిధిలోని వెంపటి గ్రామంలో వీచిన ఈదురు గాలులు, అకాల వర్షాల ప్రభావంతో పలుచోట్ల చెట్లు విరిగి రోడ్లపై అడ్డంగా పడిపోయాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య చొరవ తీసుకుని, సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. జేసీబీ, పంచాయతీ కార్మికుల సహాయంతో రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించి, రాకపోకలను పునరుద్ధరించారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల, బస్టాండు వద్ద విరిగిన చెట్లను తొలగించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవడం పట్ల గ్రామస్థులు సర్పంచ్ ను అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో ఎలాంటి ప్రమాదాలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు సహాయం అందిస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల భద్రత తమ ప్రధాన బాధ్యతగా తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ప్రధాని మోడీ జనా గ్రహ సభను విజయవంతం చేయాలి..

**హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో మే 10 న జరిగే ప్రధాని సభ కు ప్రతి కార్యకర్త హాజరు కావాలి..**

**తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారమే లక్ష్యం..**

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి**

బొమ్మర బోయిన రాజు ముదిరాజ్ నల్గొండ మే 3,(ప్రజా జ్యోతి): మే 10న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ 'జనా గ్రహ' సభ ను విజయవంతం చెయ్యాలని నల్గొండ మండల బిజెపి అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్ అన్నారు. నల్గొండ పట్టణ కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం ఆయన మాట్లాడారు..ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు నల్గొండ మండల ఇంచార్జి బొమ్మర బోయిన రాజు ముదిరాజ్ మాట్లాడుతూ... మూడవసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం




అధికారంలోకి వచ్చాక మొదటిసారి తెలంగాణకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ కి నల్గొండ మండలంలోని ప్రజలు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యి స్వాగతం పలకాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారమే లక్ష్యంగా నిర్వహిస్తున్నటువంటి ఈ సభను ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశం లో బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి,రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య, ఇరిగి చిలకమ్మ,పాలకూరి రావిగౌడ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ కొత్తపల్లి వెంకట్,మండల ప్రధాన కార్యదర్శిలు బాకీ నరసింహ, సురుకంటి వెంకటరెడ్డి, బిజెపి దళిత మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు నల్ల నరసింహ, మండల ఉపాధ్యక్షులు రేగట్టె రుక్మాగౌడ్, చింతపల్లి వెంకన్న,జిల్లా నాయకులు కొత్తపల్లి ప్రమోద్ చామకూరి మహేష్ గౌడ్,పనస సురేష్ గౌడ్, మండల కార్యదర్శి పగిళ్ల వెంకన్న ,మేకల అనిల్ కుమార్, అంతటి శ్రీకాంత్ గౌడ్, బొప్పని అంబేద్కర్, ఎస్ కే సాదక పాల్గొన్నారు.

# పేద ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్

**మోత్కూరు, మే 3 (ప్రజా జ్యోతి):**

మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డ్ లో అది బేబీ-నరసింహ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో గృహ ప్రవేశం చేయించి ఇంటిని ప్రారంభించారు. లబ్ధిదారులకు పట్టు వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నరసయ్య, వైస్ చైర్మన్



పల్లెర్ల వెంకన్న, వార్డ్ కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య, మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు గుర్రం లక్ష్మినరసింహ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అవిశెట్టి నాగరాజు, ఏడ్ల శ్రీను, నరేష్, అవిశెట్టి రాజాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా కరెంటు లైన్

**ఆలేరు మే 3 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవపురం గ్రామంలో 11 కెవి లైన్ ప్రమాదకరంగా ఊరు ఎంట్రన్స్ లో ఉండడంతో రోజు రైతులు వరి పంట కోచి గడ్డి కట్టలు ట్రాక్టర్ లో తీసుకోబోతున్న క్రమంలో కేవీ లైన్ కిందికి ఉండడంతో వడ్ల లారీ మరియు రైతుల గడ్డి కట్టాలు అనుకొని గతంలో కాలిపోయిన సంఘటనలు గుర్తున్నాయి. వెంటనే తారు రోడ్డు వెంబడి కరెంటు పోల్లు వేసి 11 కెవి లైన్ పైకి పోయే విధంగా చూడగలరని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు. చాలాసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామ సర్పంచ్ ఆవేదన వెల్లుబుచ్చుతున్నారు. ఈ సమస్య వెంటనే స్పందించి పరిష్కారం చేయాలని కోరుతున్నారు



# మజ్జిగ పంపిణీ చేసిన జనని స్వచ్ఛంద సేవ సంస్థ

**ఆలేరు మే 3 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో సేవా కార్యక్రమాలకు మారుపేరైన జనని స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఎండ దెబ్బకు గురికాకుండా ఎండ వేడి నుండి ఉపశమనం కలిగించే ల పట్టణ ప్రజలకు ఆదివారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ భాస్కర్, అధ్యక్షులు ఆనందు, కన్వీనర్ కమలాకర్, శ్రీకాంత్ ,చంద్రశేఖర్ ,భాను, సిద్ధులు, శ్రీకాంత్ ,సురేష్ చారి ,కృష్ణ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేత్రదానంతో చూపు లేని వారి జీవితాల్లో వెలుగులు

**కోదాడ టౌన్, మే 03 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణానికి చెందిన బేతు సావిత్రి ఆకస్మిక మరణం పొందిన నేపథ్యంలో భర్త వెంకటేశ్వర్లు, కొడుకు నరసింహారావు సామాజిక బాధ్యతతో బాధలో ఉండి కూడా తల్లి నేత్రాలను దానం చేశారు. ఆదివారం స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ ప్రవీణ, రాజశేఖర్ సహకారంతో ఖమ్మం నేత్రాలయం వారిని సంప్రదించి నేత్రాలను దానం చేశారు. ట్రస్ట్ ద్వారా ఇప్పటికీ 128వ నేత్రదానం చేసినట్లు తెలిపారు. మానవత్వంతో స్పందించిన కుటుంబ సభ్యులను ట్రస్ట్ అధ్యక్షులు నీలా సత్యనారాయణ అభినందించారు. నేత్రదానం చేసేందుకు అపోహాలు విడి నలుగురికి కంటిచూపును ఇచ్చేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు.



# క్రీడలో మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి ద్రోహద పడతాయి



**కోదాడ టౌన్, మే 03 ( ప్రజా జ్యోతి):**

కోదాడ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి ఎంతో ద్రోహదపడతాయని పలువురు తెలిపారు. ఆదివారం ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా కోదాడ జర్నలిస్టులు స్థానిక కటకొమ్మ గూడెం రోడ్డు బైపాస్ గ్రౌండ్ లో క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జర్నలిస్టులు నిత్యం వార్తా విధుల్లో నిమగ్నమయి వారి ఆరోగ్యాలను కూడా లెక్కచేయకుండా ఉంటారు. అలాంటి వారికి క్రీడా పోటీలు ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహించినట్లయితే ఈ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందుతారని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు జర్నలిస్టుల మధ్య ఐక్యతను, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాతంగి సురేష్, జూలూరి బసవయ్య, శ్రీకాంత్, శ్రీహరి, చరణ్, శ్రీనివాస్, మణికంఠ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గంప వర్ధనమ్మ కుటుంబానికి పరామర్శ



**ఆలేరు మే 3 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు గంప మనోహర్ తల్లీ గోవర్ధనమ్మ ఇటీవల మరణించినారు. ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించరూ. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చయ్య, జిల్లా కార్యదర్శి కృష్ణ ,జిల్లా నాయకులు నర్సింలు ,కుమారస్వామి ,వెంకటేష్ ,మహేందర్ ,సంపత్ ,శంకర్ దినేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచితం మజ్జిగ పంపిణీ

**ఆలేరు మే 3 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవపురం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు సెంటర్లో పనిచేస్తున్న హమాలి కార్మికులకు గ్రామ సర్పంచ్ పరిధి మమత సంతోష్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శివకుమార్, ఇన్చార్జి సాయికుమార్, రైతులు మల్లయ్య ,సాయి, రాములు ,మల్లయ్య, శ్రీనివాస్ ,సిద్ధులు, మల్లేష్ ,నర్సింలు ,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# గుక్కెడు నీళ్లు ఇవ్వండి మహా ప్రభో...

**హాలియా,మే3(ప్రజా జ్యోతి)**



మండలంలోని ఇబ్రహీంపేట గ్రామపంచాయతీ పరిధిలోని సూరేపల్లి ఎక్స్ రోడ్(హజారి గూడెం స్టేజి) సమీప నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు10 ఇండ్లకు పైగా నివసిస్తుండగా మిషన్ భగీరథ పైప్ లైన్ కనెక్షన్ ఉన్నప్పటికీ గత కొంతకాలంగా నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ప్రజలు తాగు నీటి కోసం సమీపంలోని రైస్ మిల్లులపై ఆధారపడుతూ అక్కడి నుంచి నీళ్లు తెచ్చుకుని జీవనం కొనసాగిస్తున్నారు. ఈ సమస్యపై గతంలో మునిసిపాలిటీ అధికారులకు,ప్రస్తుతం గ్రామపంచాయతీ అధికారులకు నాయకుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా దివ్యాంగురాలు గుర్రం మంగమ్మ తన ఆవేదన వ్యక్తం చేస్తూ తాగునీటి కొరతతో రోజువారి జీవితం కష్ట సాధ్యమైందని తెలిపారు. చిన్నపిల్లలు,వృద్ధులు నీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రస్తుతం ఎండాకాలంలో పరిస్థితి విషమంగా మారుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి తాగునీటి సరఫరాను పునరుద్ధరించి ప్రజల ప్రాణాలను రక్షించాలని స్థానికులు వేడుకుంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# ఈదురుగాలుల బీభత్సం..








## విరిగిపడిన చెట్లు,తెగిపడిన తీగలు

## పునఃరుద్ధరిస్తున్న అధికారులు

**మిర్యాలగూడ, మే 03,( ప్రజాజ్యోతి ):**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది... అప్పటివరకు దాదాపు 45 డిగ్రీల ఉష్ణోగ్రతలతో అగ్ని వర్షం కురిపించిన భానుడు... సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా వాతావరణం లో మార్పులు జరిగి ఈదురుగాలులతో మిర్యాలగూడ నియోజకవర్గంలో బీభత్సం జరిగింది. గత కొద్దిరోజులుగా ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు ఉపశమనం కలిగిస్తూ ఆకాశం మేఘావృతమై అకాల వర్షం కురిసింది. అయితే, వర్షంతో పాటు వీచిన భారీ ఈదురు గాలులు పట్టణంలో భీభత్సాన్ని సృష్టించాయి. గాలుల ధాటికి పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న పలు వ్యాపార సముదాయాల బోర్డులు, ఫ్లెక్సీలు కింద పడిపోయాయి. సాగర్ రోడ్డులోని కొన్ని దుకాణాల ముందు ఏర్పాటు చేసిన భారీ సైన్ బోర్డులు నేలకొరగడంతో వాహనదారులు, బాటసారులు భయాందోళనకు గురయ్యారు. ఈదురు గాలుల వల్ల పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగలు తెగిపడటం, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. మిర్యాలగూడ పట్టణం తో పాటు పలు గ్రామాలలో ఈదురు గాలులకు చెట్లు విరిగి రోడ్డుకు అడ్డంగా పడిపోయాయి. ఎండ వేడిమి,ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు అకాల వర్షం వేడి నుంచి ఉపశమనం కలిగించినప్పటికీ, వ్యాపారులు,రైతులను ఆందోళనకు గురిచేసింది.?ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తమ ధాన్యం తడవకుండా ఉండేందుకు తీవ్ర ప్రయత్నాలు చేయాల్సి వచ్చింది. మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది రంగంలోకి దిగి రోడ్లపై పడిన బోర్డులను,కొమ్మలను తొలగించి పరిస్థితిని చక్కదిద్దుతున్నారు. రూరల్ పోలీసులు హైవే ల పై ఒరిగిన చెట్లను యుద్ధప్రాతిపదికన తొలగించి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు.

# వెంకటాద్రిపాలెం సబ్ స్టేషన్ లో పేలిన ట్రాన్స్ ఫార్మర్

**మిర్యాలగూడ, మే 03,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెంలోని 33 కేవీ సబ్ స్టేషన్‌లో ఆదివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఎండల తీవ్రతకు తోడు ఓవర్ హీట్ కారణంగా ట్రాన్స్‌ఫార్మర్‌లోని ఇన్సులేటర్లు ఒక్కసారిగా పేలిపోయాయి. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ నుండి మంటలు భారీగా ఎగసిపడ్డాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ ఇంజన్ సాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. అధికారులు సకాలంలో స్పందించడంతో మంటలు ఇతర విభాగాలకు వ్యాపించకుండా అడ్డుకోగలిగారు. ఈ ప్రమాదం కారణంగా స్థానిక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అధికారులు మరమ్మతు పనులను వేగవంతం చేశారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిచిన ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**ఈదురుగాలులకు ఇంటిపై పడ్డ భారీ వేపచెట్టు.. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నకిరేకల్ పట్టణంలో నేడు భారీ ఈదురుగాల బీభత్సం**

సృష్టించాయి. పలుచోట్ల చెట్లు కూలి రహదారులపై పడగా, తిప్పర్తి రోడ్డులోని వంటపాక వెంకన్న ఇంటిపై భారీ వేపచెట్టు కూలడంతో





ఇంటి రేకులు పగిలి ఇల్లు ధ్వంసమైంది. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం చందుపట్ల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించి, వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాత మాయిశ్చర్‌తో సంబంధం లేకుండా వెంటనే కాంటాలు పెట్టాలని నిర్వాహకులకు ఆదేశించారు. గత 25 రోజులుగా ఐకెపి కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఆయన రేపు లేదా మరునాడు ప్రతి ఐకెపి కేంద్రానికి ఆరు లారీల చొప్పున ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. తడిసిన ధాన్యం కొనుగోలులో మిల్లర్లు ఎలాంటి ఆటంకాలు కలిగించినా తానే స్వయంగా మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఇబ్బంది పడకుండా ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేలా అన్ని చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే వేముల వీరేశం రైతులకు భరోసా కల్పించారు.

# ఐఎన్టీయూసీ 80 వ ఆవిర్భావ వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం,**

మే 03, (ప్రజాజ్యోతి) : ఐఎన్టీయూసీ 80వ ఆవిర్భావ ఉత్సవ వేడుకలను సంస్థాన్ నారాయణపురం మండల కేంద్ర ంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్మికుల పక్షాన ఐ ఎన్ టి యు సి ఎన్నో పోరాటాలు చేసిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి అక్బర్ అలీ అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలను సాధించిందని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా ఐఎన్టీయూసీ అవతరించిందని తెలిపారు. ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు దొలా



గణేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు పులమోని శంకర్, దుర్గం గాలయ్య, సిరిపంగి దశరథ, కురువతి శ్రవణ్, జక్కుల శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు అంతటి స్వామి గౌడ్, మహేశ్వరం విగ్నేష్, బద్దుల యాదగిరి, వెంకటేష్ గుప్తా, కట్ట మల్లేష్, ఉప్పరగొని బుగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ సభకు శ్రేణులు కదలాలి: మధుసూదన్ రెడ్డి

**– ప్రధాని మోదీ సభను జయప్రదం చేయాలని పిలుపు**

**– జన సమీకరణకు నడుం బిగించిన కైరంకొండ అశోక్**

**చౌటుప్పల్, మే 03 ( ప్రజా జ్యోతి )**

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ నెల 10న నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభను దిగ్విజయం చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి కోరారు. ఆదివారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్ అధ్యక్షతన కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో మోదీ ప్రభుత్వం పోషిస్తున్న అగ్రగామి పాత్రను ప్రజలకు వివరించడానికి ఈ సభ ఒక గొప్ప వేదిక అని కొనియాడారు. క్షేత్రస్థాయిలో ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి, మోదీ నాయకత్వాన్ని బలపరిచేలా ప్రజలను పెద్ద ఎత్తున తరలించాలని దిశానిర్దేశం చేశారు.అనంతరం మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్ మాట్లాడుతూ.. ప్రధాని సభకు మండలం నుండి రికార్డు స్థాయిలో జనాన్ని తరలించేలా కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ప్రతి గ్రామం మరియు శక్తి కేంద్రాల వారీగా నాయకులు బాధ్యత తీసుకుని, ప్రజలకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కార్యకర్తలకు సూచించారు. కాషాయ జెండా రెపరెపలాడేలా చౌటుప్పల్ శ్రేణులు సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో బర్మ నాగరాణి, భాతరాజు వెంకటేష్, బండ శేఖర్, గుండెపురం నరేష్, ఉప్పు అంజనేయులు, కొయ్యాడ స్వామి, కరెంటోత్ రాజు నాయక్, కొండూరు వికాస్, వినయ్ రెడ్డి, పోలోజు భాస్కర్ చారి తదితరులు పాల్గొన్నారు.



# కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా స్నాతకోత్సవ( గ్రాడ్యుయేషన్ డే )వేడుక:






**కోదాడ టౌన్, మే 03 (ప్రజా జ్యోతి):**

కోదాడ స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో స్నాతకోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ పాల్గొని, పట్టభద్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, మానవ విలువలతో కూడిన విద్యను, అత్యాధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని, భవిష్యత్తును రూపొందించే ఆవిష్కరణలను చేపట్టాలని పట్టభద్రులకు సూచించారు, అలాగే గ్రామీణ స్థాయి నుంచి ఇంజనీరింగ్లో పట్టబద్రులు కావడం ఎంతో గర్వకారణమని, ఇదే స్ఫూర్తితో ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని పట్టభద్రులకు సూచించారు.అదేవిధంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్నత ప్రమాణాలతో సాంకేతిక విద్యను విద్యార్థినులకు అందించాలని ఉద్దేశంతో కళాశాలను స్థాపించినట్లు



వివరించడం జరిగింది.అలాగే పట్టభద్రులకు స్నాతకోత్సవ పట్టాలను కళాశాల చైర్మన్ అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి, శివాజీ, లక్ష్మణ్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు, తల్లితండ్రులు పాల్గొన్నారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.

# అకాల వర్షంతో అక్కెనపల్లి లో విద్యుత్ అంతరాయం



**నార్కట్ పల్లి, మే 3( ప్రజా జ్యోతి )**


: అకాల వర్షాల ప్రభావంతో అక్కెనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ తీగలు తెగి పడటం, విద్యుత్ స్తంభాలు విరిగిపోవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ పరిస్థితిని సర్పంచ్ సిరబోయిన నవ్య రాజు యాదవ్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. తెగిపడిన విద్యుత్ తీగల దగ్గరకు ఎవరు వెళ్లరాదని, పిల్లలను ఆ ప్రాంతాలకు వెళ్లకుండా ఉండాలని, ప్రజల భద్రతే మా ప్రధమ కర్తవ్యం మనీ అన్నారు.

# రైతుల కష్టానికి కన్నీళ్లు మిగిల్చిన వరుణుడు ....

నిడమానూరు,మే03(ప్రజా జ్యోతి)ఃఆరుగాలం కష్టపడి పండించిన పంట కల్లాల వరకు చేరేసరికి అకాల వర్షం రైతులకు కన్నీళ్లు మిగిల్చింది. ఆదివారం సాయంత్రం వరకు మండలంలో ఎండలు మండిపోగా, ఒక్కసారిగా వాతావరణం మారి గాలిదుమ్ములు, వానరాళ్లతో కూడిన భారీ వర్షం కురిసింది. ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు వడ్ల ధాన్యాన్ని తరలించి కల్లాల్లో ఆరబోశారు. మరికొందరు రైతులు తమకు అనుకూలంగా ఉన్న రహదారులు, ఖాళీ స్థలాల్లో వడ్ల ధాన్యాన్ని




ఆరబెట్టారు. అయితే అకస్మాత్తుగా ప్రారంభమైన వర్షంతో రైతులు ధాన్యంపై టార్పాలిన్లు కప్పే అవకాశం కూడా లేకపోయింది. కష్టపడి పండించిన వడ్ల ధాన్యం రైతుల కళ్లముందే తడిసిపోవడంతో వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చేసేదేమీ లేక రైతులు రోదించిన దృశ్యాలు హృదయ విదారకంగా మారాయి.అదేవిధంగా ఉమ్మడి నల్గొండ జిల్లావ్యాప్తంగా ఈదురుగాలులు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది.అదేవిధంగా నిడమానూరు మండలంలోని పలు గ్రామాల్లో గాలి దుమారానికి చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దీంతో నాగార్జునసాగర్ నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయి ప్రజలు అంధకారంలో మగ్గిపోయారు.





# ఘనంగా శ్రీ శుభం కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవం..

## నలగొండలో ఆధునిక సౌకర్యాలతో శుభం కాన్వెన్షన్ హాల్..

## అన్ని శుభకార్యాలకు కావలసిన విదంగా వసతులు..

## శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

## ప్రజలకు అందుబాటులోకి శుభం కాన్వెన్షన్ హాల్ –

## నగర అభివృద్ధికి మరో ముందడుగు..

## నలగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

**నల్గొండ టౌన్ మే 3**

(ప్రజా జ్యోతి): నల్లగొండ నగర పరిధిలోని మేళ్ల దుప్పలపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శుభం కన్వెన్షన్ హాల్ ను ఆదివారం



తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నలగొండ నగర మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి తమ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కన్వెన్షన్ హాల్ నిర్వాహకులు గుండగోని నాగయ్య పుష్పలత గుండెగోని పరమేష్ చంద్రకళ లు అతిథులకు పుష్పగుచ్చం అందజేసి శాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పెరుగుతున్న ట్రాఫిక్ ని దృష్టిలో ఉంచుకొని నల్గొండ నగరానికి సమీప దూరంలో శ్రీ శుభం కన్వెన్షన్ హాల్ నిర్మించడం అభినందనీయమని అన్నారు. ఎలాంటి అవంతరాలు లేకుండా సులభంగా చేరుకోవచ్చని అధునాతన అంగులతో నిర్మించిన వివాహాది మరియు అన్ని శుభకార్యాలకు






కావలసిన విదంగా అన్ని వసతులు కల్పించారని ఈ అవకాశాన్ని నల్గొండ నగర ప్రజలు మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, కన్వెన్షన్ హాల్ నిర్వాహకులు గుండగోని పెద్దసాయి, గుండాగోని చిన్న సాయి, నల్గొండ మున్సిపల్ నగర డిప్యూటీ మేయర్ ఆమెర్, నల్గొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ అబ్బుగోని రమేష్ నల్గొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, బిజెపి నాయకులు బండారు ప్రసాద్ నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు అల్లి శభాష్ యాదవ్, అల్లి మల్లికార్జున్ యాదవ్, అబ్బాగోని కవిత, రేగట్టే అండాలు,లింగస్వామి, వంగూరి రాఖీ,సట్టు బలరాం, వెంకటేశ్వర రెస్టారెంట్ల అధినేత రామేశ్వర్ రావు,పిల్లి రామరాజు యాదవ్, బుర్రి భూపతి రెడ్డి, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే పోచంపల్లి కో-ఆప్షన్ ఎన్నికలు... లాంఛనమే!

**భూదాన్ పోచంపల్లి, మే 03 (ప్రజాజ్యోతి):**

పురపాలక సంఘంలో కో-ఆప్షన్ సభ్యుల (4) ఎన్నికకు నామినేషన్ ప్రక్రియ ముగిసింది. జనరల్ స్థానాలకు మద్ది మధుసూదన్ రెడ్డి, బండారు ప్రకాష్ రెడ్డి, మహిళా స్థానాలకు సంగెం లలిత, బోడ రమాదేవి నామినేషన్లు దాఖలు చేశారు. అల్పసంఖ్యాక వర్గం నుంచి సయ్యద్ ఏజాస్, మహమ్మద్ రసూల్ అభ్యర్థిత్వాలు సమర్పించారు. అనంతరం బండారు ప్రకాష్ రెడ్డి, సంగెం లలిత తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. దీంతో మిగిలిన అభ్యర్థుల ఎన్నిక నేడే లాంఛనంగా జరగనుంది. ఉదయం 11 గంటలకు మున్సిపల్ సమావేశ మందిరంలో ఎన్నిక నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె. అంజన్ రెడ్డి తెలిపారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, అభ్యర్థులు, పాలకవర్గ సభ్యులు సమయానికి హాజరై నిబంధనలు పాటించాలని సూచించారు.



# చిట్యాలలో కాంగ్రెస్ ఫ్లెక్సీల చింపివేత పోలీసులకు ఫిర్యాదు





## ఇది బిఆర్ఎస్ నాయకులు పని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపణ

**చిట్యాల మే 03 (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

చిట్యాల పట్టణంలో శ్రీ బాలా నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఉత్సవాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు చింపివేయడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ చర్య బీఆర్ఎస్ పార్టీ నేతల పని అని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఎనిమిదో వార్డు కౌన్సిలర్ కుక్కల మోహన్,కాంగ్రెస్ నాయకుడు కంభంపాటి సతీష్ కలిసి చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కౌన్సిలర్ మోహన్ మాట్లడుతూ ఆధ్యాత్మిక వేడుకల వేళ ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేయడం సరికాదని, నేను దళితుడునని కళ్యాణ ఉత్సవాలలో పాల్గొనడం వారికి నచ్చక మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



లింగయ్య ప్రోత్బలంతో ఫ్లెక్సీలు ధ్వంసం చేశారు. వారిని గుర్తించి వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఏర్పుల పరమేష్,నాయకులు పందిరి రమేష్ గుండెబోయిన సైదులు,బొబ్బలి రామిరెడ్డి,ఎస్ కే ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివానంద్ హోమ్స్ ప్రారంభం

**డి టి సి పి లేఔట్స్ తో పాటు**

**ప్రజలకు నచ్చిన విధంగా హోమ్ డిజైన్..**

**మంచి సరసమైన అతి తక్కువ ధరలకే ఇండ్లు అమ్మబడును..**

**నల్గొండ మాజీ జెడ్పీ చైర్మన్**

**బండ నరేందర్ రెడ్డి**

**శివనంద ఓమ్స్ పట్టణానికి మరో కొత్త వ్యాపారం..**

**24 గంటలు సెక్యూరిటీ సౌకర్యం..**

**నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి, గుమ్మల**

**నల్గొండ టౌన్ మే 3 (ప్రజా జ్యోతి):**

నల్లగొండ పట్టణంలోని గుండ్లపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శివానంద్ హోమ్స్ ను నల్గొండ మాజీ జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, 11 వ డివిజన్ కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్ లతో కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్గొండ మాజీ జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధిలో భాగంగా కొత్త వెంచర్లు, నివాస ప్రాజెక్టులు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందిస్తాయని తెలిపారు. శివానంద్ హోమ్స్ అందరికీ ఆధునిక సౌకర్యాలతో కూడిన ఇండ్లను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు ఆమంచి రాజలింగం తెలిపారు. విశాలమైన రోడ్లు, పార్క్, డ్రైనేజ్, తాగునీటి , కాంపౌండ్ వాల్ వీధి దీపాలు మరియు విద్యుత్ సౌకర్యాలు, వాస్తు ప్రకారం ప్లాట్ డిజైనింగ్ లతోపాటు 24 గంటలు సెక్యూరిటీ అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ బొడ్డుపల్లి రమేష్, బొల్లెద్దు లింగయ్య, మామిడి శ్రవణ్, జిల్లపల్లి గణేష్, వంగూరి నగేష్, గుండ్లపల్లి సర్పంచ్ వంగూరి రమేష్, మాజీ ఎంపిటిసి ఇరిగి సహదేవ్, కార్తిక్ ,నల్గొండ మున్సిపల్ కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్ గౌడ్, స్థానిక ప్రజలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# మల్లపురాజుపల్లిలో మద్యం నిషేధించాలని భారీ ర్యాలీ

**-బెల్ట్ షాపుల భరతం పట్టాలని నడుం బిగించిన మహిళలు**

**నాంపల్లి,మే,03(ప్రజాజ్యోతి):**

మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామంలో ఆదివారం బెల్టు షాపులు నిర్మూలించాలని కోరుతూ మహిళ సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. గ్రామంలో బెల్టు షాపులలో



నేటి నుండి పూర్తిగా మద్యం నిషేధిస్తున్నట్లు గ్రామస్తుల సహకారంతో తీర్మానం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని, కుటుంబాల ఆర్థిక పరిస్థితిని, యువతను నాశనం చేస్తున్న మధ్యాన్ని కట్టడి చేసేందుకే బిల్ట్ షాపుల భరతం పట్టాలని నడుం బిగించారు. ఎవరు బెల్టు షాపులు నిర్వహించవద్దని హెచ్చరించారు. మద్యం అమ్ముతున్న వారిని గుర్తించి అట్టి వారిపై రూ.25,000 జరిమానా విధించడం జరుగుతుందన్నారు. మద్యం అమ్మేవారిని పోలీసులకు పట్టిస్తేరూ.5,000 పారితోషికం ఇస్తామన్నారు. మద్యం అమ్మినా, తాగిన పోలీసు వారిచే చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంటిపల్లి మణిమాల శ్రీశైలం, ఉప సర్పంచ్ గజ్జల యాదగిరి రెడ్డి, వార్డు సభ్యులు, పోలీస్ సిబ్బంది ,గ్రామ ప్రజలు, మహిళ సంఘాలు పాల్గొన్నారు..

# ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఆరోగ్యమైన ప్రసవం..

**నూతనకల్... మే 03 (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఆరోగ్యమైన ప్రసవం జరుగుతుందని గర్భిణీలు సాధారణ డెలివరీ అయి ఆరోగ్యవంతంగా ఉంటారని మండల వైద్యాధికారిని డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన పుల్లూరి రమ్య భర్త ఏకస్వామి శనివారం రాత్రి 11:30 కి పురిటి నొప్పులతో ఆసుపత్రికి వచ్చి అడ్మిట్ అయ్యారు ఆదివారం ఉదయం 8:45 లకు సాధారణ డెలివరీ చేయడంతో రమ్య పండంటి ఆడ శిశువుకు జన్మనిచ్చినట్లు శిశువు 2.2 కేజీల బరువుతో ఉండి తల్లి కూతుర్లు ఆరోగ్యంగా ఉన్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చి వైద్యాన్ని పొందినట్లయితే ప్రజలకు ఎలాంటి ఆర్థిక భారం ఉండదని, కావున ప్రజలు



ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్య సేవలు పొంది ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్, హెచ్.ఎస్ చిన్ని,శైలజ, ప్రియాంక,నర్సింగ్ ఆఫీసర్ నాగమణి,ఆశా కార్యకర్త వెంకటమ్మ,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టాలి.... - ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి







**హాలియా,మే3(ప్రజా జ్యోతి)**

ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం గాలి బీభత్సానికి విద్యుత్ స్తంభాల కూలి పోయి విద్యుత్ నిలిచిపోవడంతో పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అధికారులకు సూచించారు. హాలియా పట్టణంలో సాయంత్రం అకాల వర్షం గాలివాన బీభత్సానికి కూలిన రెండవ వార్డులో విద్యుత్ స్తంభాలు ఆరో వార్డులో గాలికి లేచిపోయిన ఇంటి పైకప్పు లను ఆయన పరిశీలించారు.విద్యుత్ లైన్లలో ఎటువంటి నష్టం జరిగిన వెంటనే సంబంధిత ట్రాన్స్ కో అధికారులు వీధుల వారీగా పరిశీలించి పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.గాలివాన బీభత్సానికి మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు అంగడి బజార్ లో విద్యుత్ స్తంభం కూలిపోవడంతో హాలియా పట్టణం అంతా చిమ్మ చీకటిగా మారింది.దీంతో ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించి మున్సిపాలిటీ,విద్యుత్ అధికారులకు పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గౌనీ రాజా రమేష్ యాదవ్,వార్డు కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, చెరుపల్లి ముత్యాలు,నాయకులు సాగర్ రెడ్డి,చిట్టిపోలు కరుణాసాగర్,గడ్డం రమణయ్య, బాబుద్దీన్,పల్ రెడ్డి నారాయణరెడ్డి సాజిద్ పలువురు నాయకులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి 5 వేల ఆర్థిక సాయం



**చిట్యాల మే 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

నల్గొండ జిల్లా చిట్యాల మండలం పిట్టంపల్లి శివారులో నోస్ కంపెనీలో రియాక్టర్ పేలుడు కు గురై మరణించిన బొడ్డు బాలకృష్ణ పార్థిక దేవానికి నివాళులర్పించి ది చిట్యాల లారీ ఒనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాటి దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముత్తుని కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానకర్యదర్శి అక్కేనపెల్లి గణేష్, కోశాధికారి గురిజ. జంగయ్య గౌడ్, ఉపాధ్యక్షులు బొడ్డు యాదయ్య గౌడ్, మాజీ ప్రధానకార్యదర్శి రేగులగడ్డ జగన్ గౌడ్, కార్యవర్గ సభ్యులు ముద్దగోని శ్రీనివాస్ గౌడ్, బొడ్డు స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కావాలనే రైతులను రెచ్చగొడుతున్నారు.. కెసిఆర్, హరీష్ పై బీర్ల అయిలయ్య ఫైర్

**/హైదరాబాద్ః**

బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి టి. హరీష్ రావు అధికారం కోల్పోయిన అక్కసుతో, తమ రాజకీయ స్వలాభం కోసం అనవసరంగా రైతులను రెచ్చగొడుతున్నారని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మండిపడ్డారు. తమ ప్రభుత్వం రైతులకు పెద్ద పీట వేసిందని ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో చెప్పారు. రాష్ట్రంలో 8 వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రైతులను రెచ్చగొట్టే చర్యలు మానుకోవాలని ఆయన హరీష్ రావుకు హితవు చెప్పారు.ాశ్రీంశీ =ఝుం – కెటిఆర్ సాయం.. బ్రెయిన్ ట్యూమర్ జయించిన బాలిక ాంజవతీఅంవఎవత్ మరిన్ని కనుగొనండి తెలంగాణ వార్తలు వార్తల యాప్ మన తెలంగాణ రైతులను రెచ్చగొట్టేందుకు ధర్నాలు చేయిస్తున్నారని ఆయన విమర్శించారు. కెసిఆర్ ఫాం హౌస్‌లో కూర్చొని రైతులను రెచ్చగొడుతున్నారని ఆయన విమర్శించారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు రైతులను ఆదుకున్నారా ? అని ఆయన ప్రశ్నించారు. రైతుల రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేశామని ఆయన చెప్పారు. రైతు భరోసా ఇచ్చామని, సన్న బియ్యం పండిస్తే ఐదు వందల రూపాయల బోనస్ ఇస్తున్నామని ఆయన వివరించారు. రైతుల సంక్షేమం చూసి జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. రైతుల వద్ద ఆఖరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని ఆయన వివరించారు.

